నెట్ బాల్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

తాంసి(ఎదులాపురం), మే 19 : ఆదిలాబాద్‌లోని ఎస్ఆర్‌డీజీ పాఠశాలలో ఆదివారం నెట్ బాల్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథులు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలని ఎస్ఆర్‌డీజీ పాఠశాల జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ క్రాంతికుమార్, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్, పెట్ సంఘం కార్యదర్శి స్వామి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి హరిచరణ్ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

లక్ష్మణచాంద, మే 19: ధర్మారం గ్రామంలోని పోచమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి కోడిపుంజులు, మేకపోట్టేలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

మోతాదుకు మించి రసాయనాలు వాడొద్దు

తాంసి(ఎదులాపురం), మే 19: మోతాదుకు మించి రసాయనాలు వాడుతూ మామిడి పండ్లను మగ్గిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కన్సుమర్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు డిమాండ్ చేశారు. దేవాపూర్ చెక్‌పోస్ట్ వద్ద చేసిన తనిఖీల్లో ఆరు లారీలను పట్టుకోగా వాటిని జోనల్ అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ అమృత శ్రీతో కలిసి పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించి మోతాదుకు మించి కెమికల్‌ను వాడుతున్నట్లు తమ పరిశీలనలో తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ కృత్రిమంగా మామిడి పండ్లను మగ్గిస్తూ మార్కెట్‌కు పంపుతున్నారని, ఈ విషయంపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ, జిల్లా అధ్యక్షుడు దోమటి కిరణ్‌కుమార్, కార్యదర్శి షేక్ ఇర్ఫాన్, శివ, హేమవతి, రమ, సురేందర్, సురేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

కుల గణన నిర్వహించాలి

భైంసా, మే 19 : కులగణన నిర్వహించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్‌గా లేని కులాలు ఎన్నో ఉన్నాయని ఇలాంటి వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా బీసీలో ఏ, బీ, సీ, డీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తే బీసీలోని అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువకులకు మూడు నెలల శిక్షణ

భైంసా, మే 19 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిరుద్యోగ యువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్‌ట్రక్షన్స్ హైదరాబాద్‌లో జేసీబీ డ్రైవింగ్‌లో మూడు నెలల శిక్షణ ఉంటుందని న్యాక్ సెంటర్ ఇన్‌చార్జి ద్యావత్ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పిస్తారని, ఈ శిక్షణకు పదో తరగతి పాస్, ఫెయిల్, అడ్మిషన్ల కొరకు ఈ నెల 22 చివరి తేదీ అని పేర్కొన్నారు. వివరాలకు 9866565156 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

లక్ష్మణచాంద, మే 19: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం రాచాపూర్, చామన్‌పల్లి గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో గ్రామ వీడీసీ సభ్యులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ప్రచారం

కుభీర్, మే 19 : కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని అధ్యాపకులు ఆదివారం చొండి, గోడ్సర గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు వసతుల గురించి వివరిస్తూ ఫ్రీ అడ్మిషన్లు పొందాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనం పూర్తయ్యేదెప్పుడో..?

- మందకొడిగా నిర్మాణ పనులు
- పూర్తికాని విద్యుత్, పెయింటింగ్ పనులు
- వచ్చే విద్యా సంవత్సరానికి అందేనా?

రూఫ్‌టాప్ లేక అసంపూర్తిగా ఉన్న డైనింగ్ హాల్

కుంటాల, మే 19 : కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి పథకంతో సర్కారు పాఠశాలలకు మహర్దశ పట్టింది. బడుల్లో విద్యార్థులకు డిజిటల్ విద్య బోధనతో పాటు వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నది. ఎంపిక చేసిన గ్రామాల్లో కోట్ల రూపాయలతో బడులను నిర్మించ తలపెట్టింది. కుంటాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో పాత భవనాన్ని కూల్చివేయనున్నారు. ఇదే పాఠశాల ఆవరణలో రూ.1.52 కోట్లతో ఎంఓఎంబీ పథకం కింద ఆరు తరగతి గదులు, ఒక డైనింగ్ హాల్, పాత తరగతి గదులు, టాయిలెట్లకు మరమ్మతులు చేపట్టారు. త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభంకానున్న నేపథ్యంలో కొత్త తరగతి గదులు అందుబాటులోకి వస్తాయా రావా అనేది సందిగ్ధంలో ఉంది. తరగతి గదుల్లో విద్యుదీకరణ, పెయింటింగ్, డైనింగ్ హాల్, రూఫ్‌టాప్, నీటి సరఫరా, ఇతర పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ తరగతి గదుల్లో డిజిటల్ టీచింగ్ పరికరాలు రానుండడంతో విద్యుత్ సరఫరా తప్పనిసరి, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ఈ విద్యాసంవత్సరానికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ వివరణ కోరగా సమయానికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, పెండింగ్ పనులు త్వరలో పూర్తి చేసి ఈ విద్యాసంవత్సరమే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకవస్తామని తెలిపారు. పెయింటింగ్ పనులు మరో కాంట్రాక్టింగ్ కంపెనీకి చెందినవని అన్నారు. మరోవైపు ఉపాధి హామీ నిధులతో ప్రారంభించిన పాఠశాల చుట్టు కంపౌండ్ వాల్ పనులు వేగంగా సాగుతున్నాయి.

పెయింటింగ్, విద్యుత్ సరఫరా కల్పించాల్సి ఉన్న తరగతి గదులు

చకచకా కల్యాణ మండప పనులు

ఆలయం వద్ద సాగుతున్న కల్యాణ మండప నిర్మాణ పనులు

దిలావర్‌పూర్, మే 19 : దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామంలోని శ్రీ కాల్వ లక్ష్మీ నర్సింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుంచి పది రోజుల పాటు నిర్వహిస్తారు. 23న శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి వారి కల్యాణం జరుగుతుంది. కల్యాణానికి వచ్చే భక్తుల ఇబ్బందులను గుర్తించి కేసీఆర్ ప్రభుత్వం రూ.50 లక్షలు దేవాదాయ శాఖ నిధులు మంజూరు చేసింది. ఈ పనులను గత సంవత్సరం ఆగస్టులో ప్రారంభించినారు. అప్పటి నుంచి కల్యాణ మండప పనులు చక చకాసాగుతున్నాయి. కల్యాణం మండపంను నర్సింహస్వామి కల్యాణం వరకు అందించేందుకు సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు పనులు చకచకా చేస్తున్నారు. ఈ కల్యాణ మండపం పనులు పూర్తయితే భక్తులకు ఇబ్బందులు ఉండవని గ్రామస్తులు అంటున్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ఖానాపూర్, మే 19: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఖానపూర్ ఆర్ఐ రాజేశ్వర్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 శాతం తేమ ఉన్న వరి ధాన్యాన్ని తూకం వేస్తూ ఎప్పటికప్పుడు బ్యాగులను రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోళ్ల నిర్వహణలో జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సెంటర్ నిర్వాహకులు శ్రీకాంత్, కన్నయ్య, రైతులు ఉన్నారు.

నాటి జ్ఞాపకాలు నేటికి పదిలం

సోన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1997-98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు

నిర్మల్ చైన్‌గేట్, మే 19 : సోన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆదివారం నిర్మల్‌లోని ఫంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. చదువుకున్న రోజులలో గడిపిన జ్ఞాపకలను నెమరువేసుకున్నారు. అప్పటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, పత్తి శివప్రసాద్, మహేశ్‌చందర్, రాజేశ్వర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎన్‌రెడ్డి జూనియర్ కళాశాలలో..

నిర్మల్ చైన్‌గేట్: ఏఎన్‌రెడ్డి జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు

నిర్మల్ చైన్‌గేట్, మే,19: నిర్మల్ లోని ఏఎన్‌రెడ్డి జూనియర్ కళాశాలలో1996-98 బ్యాచ్ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత నిర్మల్‌లోని మారుతి ఇన్‌లో కలుసుకున్నారు. అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి అధ్యాపకులు శంకర్, ప్రకాశ్, చిన్నయ్య, రాంచందర్‌రావు, నాగేశ్వర్‌రావు, రాజా రమేశ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సతీశ్, వేణుగోపాల్, సత్యనారాయణ, ప్రవీణ్, రాంబాబు, రవీందర్, మాలతి, ప్రతిభ పాల్గొన్నారు.

శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో..

భైంసా : శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలో 1990- 91 పదో తరగతి బ్యాచ్..

భైంసా, మే 19: పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో 1990- 91 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట చేరారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులు పద్మావతి, జాదవ్ పుండలిక్ రావు, వినాయక్ రావు, దొంతుల గంగాధర్, రమేశ్, పూర్వ విద్యార్థులు హన్మంత్ రావు, లక్ష్మణ్, కిరణ్మయి, వనిత, తదితరులు పాల్గొన్నారు.

జైనథ్ జడ్పీ హైస్కూల్‌లో..

ఉపాధ్యాయులతో కలిసి 2001-08 పదో తరగతి బ్యాచ్..

జైనథ్, మే 19 : జైనథ్ జడ్పీ హైస్కూల్‌లో 2007-08 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఒకే చోట చేరారు అప్పటి గురువులకు సన్మానించారు. చిన్న నాటి జ్ఞాపకలను గుర్తు చేసుకొని అందరూ ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా గడిపారు.

కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



తాంసి: కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు

తాంసి, మే 19 : కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులంతా 34 ఏళ్లు తర్వాత కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌రావ్, నిర్వాహకులు షేక్ మునీర్, గంగాధర్, లక్ష్మణ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

పెంబి, మే 19: చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి చెందిన ఘటన ఇటిక్యాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... ఇటిక్యాల గ్రామానికి చెందిన సుంచు లస్మయ్య (41) శనివారం సాయంత్రం చేపలు పట్టడానికి గ్రామంలోని మాలకుంట చెరువుకు వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా ఆదివారం ఉదయం చెరువులో మృతదేహం లభించింది. భార్య సుంచు నర్సవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తాం

కాలనీలో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, మే 19 : నిర్మల్‌లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో ఆయన పర్యటించారు. చైర్మన్‌కు రోడ్లు, డ్రైనేజీలు లేవని కాలనీ వాసులు విన్నవించారు. త్వరలోనే కాలనీలో నూతన రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కౌన్సిలర్ ఎర్రవోతు నవనిత-సురేందర్, ముజాహిద్, నాయకులు మల్లారెడ్డి, కాలనీ వాసులు ఉన్నారు.

సంఘ బలోపేతమే లక్ష్యం

నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు

నిర్మల్ అర్బన్/భైంసా, మే, 19 : పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంలో క్రియశీలంగా వ్యవహరిస్తున్న జిల్లా ప్రధానకార్యదర్శిగా హరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శిగా పెద్దకాపు సత్యనారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ జారీ చేసిన నియామకపత్రం ఆదివారం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శంకర్ అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ పాల్గొన్నారు.

సుందరయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

తాంసి(ఎదులాపురం), మే 19 : తెలంగాణ సాయుధ పోరాటం, స్వాతంత్ర్య ఉద్యమంలో, నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్లిన పుచ్చలపల్లి సుందరయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. ఆదిలాబాద్‌లోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్ పాల్గొన్నారు.

గౌతమ బుద్ధుడి మార్గం అనుసరణీయం

భైంసాటౌన్, మే 19 : గౌతమ బుద్ధుని జ్ఞాన ఆలోచనలు విశ్వవ్యాప్తం చేసేలా అందరూ ఆయన మార్గాన్ని అనుసరించాలని బీఎస్ఐ బౌద్ధాచార్యులు ప్రసంజిత్ హేమ్లే అన్నారు. ఆదివారం సిద్దూర్ గ్రామంలో గౌతమ బుద్ధుడు 2568వ జయంతిని నిర్వహించారు. గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గౌతమ బుద్ధుడు జీవిత చరిత్రపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవరావు, విఠల్, న్యాయవాది అశోక్ చంద్రే, ధర్మరాజ్, జాదవ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

మాస్టర్ ట్రైనర్ అవార్డు అందుకున్న లక్ష్మణ్

అవార్డును అందుకుంటున్న లక్ష్మణ్

భైంసా, మే 19 : భైంసాకు చెందిన వాడేకర్ లక్ష్మణ్ ఆదివారం ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగిరి చేతుల మీదుగా మాస్టర్ ట్రైనర్ అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, ఉచిత కోచింగ్ సెంటర్ నిర్వహణ, సామాజిక సేవ, తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని అవార్డును అందజేసినట్లు విశ్వతేజ ఫౌండర్ శ్రీహరి తెలిపారు.

గో సంరక్షణ పోస్టర్ విడుదల

కుంటాల, మే 19 : కుంటాల గజ్జలమ్మ దేవస్థానంలో ఆదివారం గో సంరక్షణ పోస్టర్ విడుదల చేశారు. ఆవులను వధించడం, అక్రమ రవాణా చేయడం రాజ్యాంగంలోని 49 ఆర్టికల్‌కు వ్యతిరేకమని, దేవాలయాలకు వదిలిపెట్టిన ఆవులు, కోడె దూడలు, ఎద్దులు అమ్మడానికి ఎవరికి అధికారం లేదని, వీలైన ప్రతి కుటుంబం కనీసం ఒక ఆవును పెంచాలని జిల్లా గోసేవా పరముఖ్ కొత్తకాపు నారాయణ అన్నారు. కార్యక్రమంలో జక్కుల గజేందర్, తాటి శివ, జక్కని గజేందర్, సోమ మోహన్, హరిప్రసాద్, అంగరి గజేందర్, రంజిత్, గాండ్ల బాబు, చిప్ప హన్మండ్లు, చరణ్, సురేశ్, భక్తులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

బోథ్, మే 19 : వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రాము హెచ్చరించారు. ఆదివారం బోథ్- కుచులాపూర్ గ్రామాల మధ్యలో వాహనాల తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుతుపున్న పలువురిపై కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

23న స్పాట్ కౌన్సెలింగ్

ఇచ్చోడ, మే 19 : మండలంలోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు గురుకులంలో ప్రవేశానికి ఈ నెల 23న బాలికలు, 25న బాలుర విద్యార్థులు స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని తెలిపారు. బాలికలకు ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో, బాలురకు లాల్‌టెక్డి ఉట్నూర్ కళాశాలలో కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు.

ఉదారి కవితా సంపుటికి వెన్నెల అవార్డు

తాంసి, మే 19 : ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, తాంసి మండలం బండల్ నాగపూర్ వాసి డాక్టర్ ఉదారి నారాయణ రచించిన 'మళ్లీ మనిషిలోకి' కవితా సంపుటి వెన్నెల సాహితీ సంగమం అవార్డుకు ఎంపికైంది. ఈ విషయాన్ని సంస్థ నిర్వాహకులు వంగర నర్సింహారెడ్డి, పర్కపెల్లి యాదగిరి, మల్లారెడ్డి వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల నుంచి 2023లో ప్రచురించిన 60 కవితా సంపుటిల నుంచి ఉదారి సంపుటి ఎంపిక కావడం విశేషం. న్యాయ నిర్ణేతలుగా యార్ల గడ్డ రాఘవేంద్రరావ్, దర్భశయనం శ్రీనివాస చార్యులు ఉన్నారు.

కుక్కల దాడిలో నలుగురికి తీవ్రగాయాలు

భైంసాటౌన్, మే 19: వానల్‌పాడ్ గ్రామంలో ఆదివారం కుక్కలు నలుగురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. రాజవ్వ, లక్ష్మణ్, లక్ష్మి, జనార్దన్‌పై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. వీరిని స్థానికులు చికిత్స నిమిత్తం కోసం దవాఖానకు తరలించారు. అలాగే ఒక లేగదూడపై కూడ కుక్కలు దాడి చేసి గాయపరిచాయి.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

CHANGE OF NAME

By This deed I, the under signed **ALURI MAGGIDI SRINAVAS REDDY S/o. ALURI MAGGIDI NARSA REDDY** R/o. H.no.1-91, Siddalakunta Village, Mdl. Soan, Nirmal District, Telangana Pin 504105, have changed my name to **ALURI MAGGIDI SRINIVAS REDDY S/o. ALURI MAGGIDI NARSA REDDY** for all future purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఖరీదు

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, కరీంనగర్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

జాతీయ స్థాయి ఉషూ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులు

భైంసా, మే 19 : నిజామాబాద్ జిల్లా టీటీడీ కల్యాణ మండపంలో అమట్యూర్ ఉషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదిన రెండవ జూనియర్ రాష్ట్ర స్థాయి ఉషూ క్రీడల ఎంపిక పోటీలు నిర్వహించారు. అందులో నిర్మల్ జిల్లా నుంచి 10 మంది క్రీడాకారులు బంగారు, రజత , కాంస్య పతకాలు సాధించినట్లు ఖేల్ ఇండియా ఉషూ కోచ్ శ్రీరాముల సాయికృష్ణ తెలిపారు. ఉషూ విభాగంలో జీ అనన్య, 60 కేజీల విభాగంలో ఎల్ అలేఖ్య, 80 కేజీల విభాగంలో హర్ష వర్ధన్ (భైంసా) బంగారు పతకం, ఎస్ విద్య (గోడాపూర్), 48 కేజీల విభాగంలో ఎస్ రామ్‌చరణ్ (పాంగ్రి), 56 కేజీల విభాగంలో యూ ఆకాశ్ (కోలూర్) రజత పతకం, 45 కేజీల విభాగంలో డీ సమీక్ష (భైంసా), 52 కేజీల విభాగంలో ఏ త్రిశుల్ (భైంసా), 55 కేజీల విభాగంలో ఎం సాయికమల్ (ఓని) కాంస్య పతకం సాధించారు. వీరు జూన్ 26 నుంచి 31వ తేదీ వరకు తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగే 23వ జాతీయ స్థాయి ఉషూ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి నాపేఖాన్, శివ రాజ్ గౌడ్, రాజశ్రీ, నితిన్ గౌడ్, లింగం అభినందించారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి

తాంసి(ఎదులాపురం), మే 19 : ఆదిలాబాద్‌లో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బసవేశ్వర చౌక్ వద్ద బసవేశ్వర కమిటీ సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కలాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు శివప్రసాద్, అన్నదానం జగదీశ్వర్, కేశవ్, పర మేశ్వరయ్య, గణపతి, పార్వతి, ప్రభాకరయ్య పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన డిఆర్డీవో

ఎస్పీకి ధాన్యం కుచ్చును అందజేస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

నిర్మల్ అర్బన్, మే 19 : నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో సమీకృత వ్యవసాయ క్షేత్రంలో పంటలు సాగు చేయడం అభినందనీయని నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సమాఖ్య, నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో తయారు చేసిన ధాన్యపు కుచ్చులను డీఆర్డీవో విజయలక్ష్మి ఎస్పీ జానకి షర్మిలకు అందించారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో సాగు చేసిన వరి ధాన్యం కుచ్చులను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలని కోరారు. ఇవి కావాల్సిన వారు సంతోష్ 9652004859, రవి 9949123090 నంబర్లను సంప్రదించాలన్నారు.

మద్యం మత్తులో బీర్‌సీసాతో దాడి

పెంబి, మే 19 : మద్యం మత్తులో గొడవపడి యువకుడిని బీరు సీసాతో దాడి చేసిన ఘటన పెంబిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్ వివరాల ప్రకారం... ఉట్నూర్ మండలం రాజంపేట గ్రామానికి చెందిన ఆత్రం సోనేరావ్ (22) తన బంధువు ఆత్రం జంగు, మిత్రుడు సాకటి కైలాస్‌తో కలిసి శనివారం పస్పుల గ్రామంలో వివాహానికి హాజరయ్యాడు. ఆనంతరం వీరు ముగ్గురు రాత్రి పెంబి మద్యం వైన్స్ షాప్‌లోని పర్మిట్ రూంలో కూర్చొని మద్యం సేవిస్తున్నారు. అక్కడే మద్యం సేవిస్తున్న మండల కేంద్రానికి చెందిన పాకాల సంతోష్ (40) ఆత్రం సోనేరావ్ జేబులో నుంచి డబ్బులు తీసుకునే ప్రయత్నం చేశాడు. దీంతో ఇద్దరు గొడవపడ్డారు. మద్యం మత్తులో సంతోష్ అక్కడున్న బీరు సీసా తీసుకొని పగులగొట్టి ఆత్రం సోనేరావుపై దాడి చేశాడు. వెంటనే పెంబి ప్రభుత్వ దవాఖానలో ప్రాథమిక చికిత్స చేయించి 108లో ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. అతని అన్న వసంత్‌రావ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శుభమ్ గౌడ్‌కు సన్మానం

శుభమ్ గౌడ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

భైంసా, మే 19 : పట్టణంలోని గురుకృప వొకే